# Phone call between Prime Minister and H.E. Benjamin Netanyahu, Prime Minister of Israel

June 10, 2020

# ధాన మంత్రి మరియు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి గౌరవనీయ బెంజమిన్ నెతన్యాహు మధ్య ఫోన్ కాల్

జూన్ 10, 2020

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి గౌరవనీయ బెంజమిన్ నెతన్యాహుతో ప్రధాన మంత్రి నేడు ఫోన్‌లో మాట్లాడారు.

ఇటీవలే నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన ప్రధాన మంత్రి నెతన్యాహుకు ఆయన తన హృదయపూర్వక అభినందనలను తెలియజేశారు, అలాగే పీఎం నెతన్యాహు నాయకత్వం మరియు మార్గనిర్దేశంలో భారత్-ఇజ్రాయెల్ భాగస్వామ్య వికాసం కొనసాగుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో వ్యాక్సిన్లు, చికిత్స మరియు రోగ నిర్ధారక పరీక్షల రంగాలు సహా పరిశోధన మరియు అభివృద్ధి ప్రయత్నాలకు సంబంధించి భారత్ మరియు ఇజ్రాయెల్ తమ సహకారాన్ని మరింత విస్తరించేందుకు అవకాశం ఉన్న రంగాలపై నేతలు చర్చించారు. ఇరు దేశాలకు చెందిన నిపుణుల బృందాల ప్రస్తుత సహకారాన్ని కొనసాగించాలని వారు అంగీకరించారు, అలాగే ఇటువంటి సహకారం యొక్క ఫలాలను మానవాళి విస్తృత ప్రయోజనం కోసం కచ్చితంగా అందుబాటులో ఉంచేందుకు వారు సమ్మతించారు.

ద్వైపాక్షిక అజెండాకు సంబంధించిన ముఖ్యమైన ఇతర అంశాలను నేతలు సమీక్షించారు, అలాగే కోవిడ్ తదనంతర ప్రపంచంలో అనేక రంగాల్లో పరస్పర ప్రయోజనకర భాగస్వామ్యాల కోసం మరిన్ని అవకాశాలను సృష్టించుకునేందుకు అంగీకరించారు. మరీ ముఖ్యంగా, వైద్య సాంకేతికత, వ్యవసాయంలో నవకల్పన, రక్షణ సహకారం మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాల్లో ఇప్పటికే పటిష్టంగా ఉన్న భారత్-ఇజ్రాయెల్ సహకారాన్ని మరింత విస్తరించేందుకు భారీగా అవకాశం ఉందని వారు అంచనా వేశారు.

మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో వెలుగుచూస్తున్న అవకాశాలు మరియు సవాళ్లపై అంచనాలను పంచుకోవడం మరియు ఒకరినొకరు సంప్రదించుకోవడం కోసం క్రమం తప్పకుండా కలిసిమెలిసి మెలగాలని ఇరు నేతలు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**జూన 10, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.